కాండం తొలిచే పురుగు నివారణపై అవగాహన

ప్రజాశక్తి - రామచంద్రపురం

తొలకరి పంటలో వరిపై ఆశించే కాండం తొలిచే పురుగు నివారణ చర్యలపై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. బుధవారం కె.గంగవరం మండలం శివల గ్రామంలో రాష్ట్రీయ క్రిషి వికాస్ యోజన ఖరీఫ్ -2025 శిక్షణా కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి అధ్యక్షతన నిర్వహిం చారు. వ జిల్లా వనరులు కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు రాజశేఖర్ మాట్లా డుతూ కాండం తొలుచు పురుగు, ఆకు చుట్టు పురుగు, లార్వా, రెక్కలు పురుగులను గుర్తింపు, నష్ట నివారణపై అవగాహన కల్పించారు. ఎడిఎ నాగ్ కుమార్ మాట్లాడుతూ రైతులు అందరికీ నానో యూరియా, నానో డిఎపిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షుడు బలుసు శివ ప్రసాద్, విఎఎ దేవి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది బాలాజీ, సత్య వేణి, శ్రీను, నాగలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

మూడు రోజులు ముప్పతిప్పలు

- 21 నుంచి 23 వరుకు దిండి వంతెనపై
- రాకపోకల నిషేధం
- ఇక పంట్లు, పడవలపైనే ప్రయాణం
- పెరిగినప్రయాణికుల రద్దీ

ప్రజాశక్తి - రాజోలు

ఉభయ జిల్లాల మధ్య దిండి-చించినాడ వంతెనకు మరమ్మతుల నేపథ్యం లో ఈ నెల 18, 21 తేదీల్లో వాహన రాకపోకలను పూర్తిగా నిషేధించారు. మరలా 21, 22,2 3 తేదీలలో వంతెనపై అంక్షాలు పెట్టినట్లు వెల్లడించారు. వంతెన బేరింగులు పాడవడంతో మరమ్మతుల్లో భాగంగా ఈ మూడు రోజులు బేరింగుల కొలతలు తీసుకునే పనుల నిమిత్తం ఈ నిర్ణయం తీసుకున్నారు. కనీసం కాలినడకన వెళ్లేందుకు కూడా అనుమతి లేదు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకూ ఈ నిబంధన అమలులో ఉంటుంది. ఈ మేరకు ఉన్నతాధికారులు ప్రకటన జారీ చేశారు. ఇటుగా రాకపోకలు నిషేధించినట్లు ప్రకటించారే తప్ప ప్రయాణికులు పంట్లు, పడవలపై ఆధారపడితే పరిస్థితులు ఏంటనే ఆలోచన చేయలేదు. జాతీయ రహదారి కావడంతో దూర ప్రాంతాలకు వెళ్లే వాహనాలు ఎలానూ సిద్ధాంతం వంతెన మీదుగా వెళ్తాయి. అయితే స్థానికులు రేవులనే ఆశ్రయించే అవకాశం ఉంది. కాగా సుమారు 23 ఏళ్లుగా అనేక మంది ప్రజలు ఈ వంతెనపై నుంచి రాకపోకలకు అలవాటు పడ్డారు. ఇక దగ్గర్లో మరో వంతెన లేదు. సాధారణ ప్రయాణికులతో పాటు, విద్యార్థులు, వ్యాపారులు ఈ రెండు రోజులూ కేవలం పంట్లు, పడవలపైనే ఆధార పడాల్సిన పరిస్థితి. కార్లు, బైక్లను సైతం పంట్లపైనే తీసుకెళ్లే అవకాశం ఉంది. జిల్లాలో వశిష్ట నదిపై సిద్ధాంతం తరువాత సుమారు 40 కిలోమీటర్ల దిగువన దిండి వద్దే వంతెన ఉంది. ఇక్కడ ఈనదిపై పలుచోట్ల ఉన్న రేవుల్లో పంట్లు, పడవలపై రాకపోకలు సాగిస్తుంటారు. ప్రస్తుతం వరదల సమయం కావడంతో రేవుల్లో రెవెన్యూ శాఖ ఆంక్షలు కూడా ఉంటాయి. అయితే ఉభయ జిల్లాల్లో పెద్ద రేవుగా ఉన్న సఖినేటిపల్లి- నరసాపురం రేవులో పంట్లు ఉండడంతో ఇక్కడ ఈ రెండు రోజులు రద్దీ విపరీతమైన రద్దీ ఉండే అవకాశం ఉంది. సోంపల్లి రేవు నుంచి పడవలపై మోటార్ సైకిళ్లను సైతం దాటిస్తుంటారు. ప్రస్తుత పరిస్థితికి తగినట్లుగా ఈ రేవుల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదు. పంట్లపై కిక్కిరిసి ప్రయాణించే అవకాశం ఉంది. దీంతో ప్రమాదాలు సంభవించే అవకాశం లేకపోలేదు.అక్కడి పరిస్థితులపైఅధికారులు దష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

రాకపోకలు నిలిపివేయడంతో నిర్మానుష్యంగా చించినాడ బ్రిడ్జి, (ఇన్‌సెట్)లో ప్రారంభమైన బేరింగ్ పనులు

విద్యార్థులు, ఉద్యోగులు అవస్థలు

రెండు జిల్లాల మధ్య గోదావరి నదిపై గల దిండి-చించినాడ వంతెనపై రాకపోకలు నిషేధించిన ప్రభుత్వం ప్రయాణికులకు తగిన ఏర్పాట్లు చేయడంలో పూర్తిగా విఫలం అయింది. సుమారు 3 నెలల పాటు రాకపోకలు నిషేధం అంటూ పదిరోజుల క్రితం ప్రకటించిన అధికారులు విద్యార్థుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకోలేదు. వంతెన మరమ్మతులకు నిధులు కేటాయింపుపై కూడా దృష్టి పెట్టలేదు. సుమారు 20 ఏళ్లుగా ఇక్కడ వంతెనపై రాకపోకలకు అలవాటు పడిన ప్రయాణికులు, వ్యాపారులు, విద్యార్థులు, ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదు. ప్రధానంగా ఇక్కడ విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలలోని రాజోలు దీవి నుంచి పశ్చిమ గోదావరి జిల్లాలో గల విద్యాసంస్థలకు అనేక బస్సులు తిరుగుతున్నాయి. ఈ దీవి నుంచి సుమారు 3 వేలకు పైగా విద్యార్థులు బస్సులో విద్యాసంస్థలకు వెళ్తారు. సుమారు 100కు పైగా బస్సులు ఉన్నాయి. అయితే వంతెనపై రాకపోకలు నిలిపివేయడంతో ఆయా విద్యాసంస్థలు బస్సులను దిండి వైపే నిలిపి వేస్తున్నాయి. సుమారు 2 కిలోమీటర్ల పొడవు గల వంతెనపై విద్యార్థులు నడుచుకుంటూ చించినాడ వైపు వెళ్తున్నారు. సాయంత్రం కూడా చించినాడ వరకే బస్లు నడుపుతున్నారు. అటువైపు నుంచి విద్యార్థులు నడుస్తునూ ఇవతలి వైపునకు వస్తున్నారు. ఇలా ఉదయం, సాయంత్రం నడక విద్యార్థులకు భారంగా మారింది. ఎండ కూడా తీవ్రంగా ఉండడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఇప్పుడు మూడు రోజులపాటు పూర్తి నిషేధం కావడంతో పంటు, పడవలై ఆదారపడవలసిన పరిస్థితి ఏర్పడింది.

రాకపోకలకు అవకాశం లేదు

వంతెన బేరింగుల కొలతలు తీసేందుకు ఇంజినీర్లు వస్తున్నందున ఈ నెల 21, 22, 23 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ కాలినడకకు కూడా వంతెనపై అవకాశం లేదు. అత్యవసరమైతే సిద్ధాంతం వంతెన మీదుగా వెళ్లాల్సిందే. లేకుంటే ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి.లైట్ వెహికిల్స్ ఉదయం 9 గంటల ముందు రాత్రి 8 గంటల తరువాత రాకపోకలు సాగుతాయి. 30 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించాలి.

-వెంకటరమణ, హైవే అథారిటీ ఇంజినీర్

రాకపోకలు నిలుపుదల : కలెక్టర్

ప్రజాశక్తి - అమలాపురం

చించినాడ వంతెన 216 జాతీయ రహదారి మరమ్మతుల నిమిత్తం మరో మూడు రోజులపాటు వంతెన పై పూర్తిగా రాకపోకలను నిలుపుదల చేయనున్నట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు చించినాడ వంతెన వద్ద మరమ్మతు పనులు, బేరింగ్ రీప్లేస్‌మెంట్ పనుల కోసం ట్రాఫిక్ నియంత్రణ కొరకు (బ్లాకు) ఈనెల 21 నుంచి 23వ తేదీ వరుసగా మూడు రోజులు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పొడిగించినట్లు కలెక్టర్ తెలిపారు. చించినాడ 216 జాతీయ రహదారి వెంబడి ప్రయాణించే వాహనదారులు ఈ విషయాన్ని గమనించి పూర్తిగా సహకరిస్తూ ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వారి గమ్యస్థా నాలకు చేరుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సౌమ్యకు న్యాయం చేయాలి

కెవిపిఎస్ డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం

సమావేశంలో మాట్లాడుతున్న తులసిరావు

కెజిబివి ప్రిన్సిపల్ రేజేటి సౌమ్యకు న్యాయం చేయాలని కెవిపిఎస్ డిమాండ్ చేసింది. అమలాపురం ప్రజా సంఘాల కార్యాలయం వద్ద బుధవారం కెవిపిఎస్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసిరావు మాట్లాడుతూ కెజిబివి ప్రిన్సిపల్ రేజేటి సౌమ్యకు వ్యతిరేకంగా తప్పుడు నివేదికలు ఇచ్చి జిల్లా ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించిన సర్వశిక్షా భియాన్ ఎపిసి సంపతరావు శశిభూషణ్ తక్షణమే విధులు నుంచి తొలగించాలని, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి విచారణ జరపాల న్నారు. సౌమ్యపై ఆముదాలవలస ఎంఎల్ఎ కూన రవి కుమార్ అనుచరులు చేస్తున్న ఆరోపణల వల్లే ఆమె ఆత్మహత్యా యత్నానికి పాల్పడిందని అన్నారు. వీటిపై సిబిఐ చే సమగ్ర విచారణ జరపాలని, ఉన్నతాధికారులకు సౌమ్యపై ఎపిసి ఇచ్చిన నివేదిక తక్షణమే బహిర్గతం చేయాలన్నారు. పొందూరు కెజిబివి పాఠశాల ప్రిన్సిసల్ రేజేటి సౌమ్య అక్రమ బదిలీని ఆపాలనారు. సౌమ్యపై ఎంఎల్ఎ కూన రవికుమార్ అనుచరలు సోషల్ మీడియాలో వాట్సప్ గ్రూపుల్లో అసత్య ఆరోపణలు ప్రచారం చేస్తున్న వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలన్నారు. పోస్టులపై సైబర్ క్రైమ్ పోలీసులు సమగ్ర విచారణ చేయాలని అన్నారు.

రేజేటి సౌమ్యకి మెరుగైన వైద్యం అందించాలని

సౌమ్యకు, కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని కెవిపిఎస్ డిమాండ్ చేసింది. ఆమెకు మద్దతు గా కెవిపిఎస్ ఉంటుందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత మహిళ పొందూరు కెజిబివి పాఠశాల ప్రిన్సిపల్ రేజేటి సౌమ్యపై కక్షసాధింపులో భాగంగానే తప్పుడు ప్రచారం జరుగుతుంటే కనీసం అధికార పార్టీ నాయకులు పరామర్శ చేయవలసింది పోయి రకరకాలుగా లేనివి, ఉన్నవి కథనాలు సష్టించి మూకుమ్మడిగా దాడి చేయడం దారుణమన్నారు. ఆమదాలవలస ఎంఎల్ ఎ కూన రవికుమార్ అనుచరులు చేస్తున్న వ్యాఖ్యలు ఆరోపణలు నిలుపుదల చేయాలన్నారు. ఈ ఘటనపై హోం శాఖ మంత్రి మాట్లాడాలని, ఎందుకు మాట్లాడటం లేదన్నారు. సిఎం గతంలో జోక్యం చేసుకొని వార్నింగ్ ఇచ్చినా తరువాత కూడా ఇలా జరగటం బాధాకరమన్నారు. మరలా మరోసారి జోక్యం చేసుకొని దళిత మహిళా ప్రిన్సిపల్ రేజేటి సౌమ్య కి న్యాయం చెయ్యాలి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ తులసి, జిల్లా గౌరవ అధ్యక్షులు జి. దుర్గా ప్రసాద్, వాకపల్లి హరీష్, కడిమి నాగరాజు, నూటుకుర్తి రాముడు, విసికె రాష్ట్ర కార్యదర్శి బొంతు రమణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చవితికి జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

గౌరవ వందనం స్వీకరిస్తున్న ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్

రానున్న వినాయక చవితి ఉత్సవ ఏర్పాట్లలో ఏ విధమైన ప్రమాదాలు జరగకుండా యాత్రికులు తగు విధమైన చర్యలు తీసుకోవాలని ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ అన్నారు. బుధవారం రాజోలు సర్కిల్ పరిధిలోని సఖినేటిపల్లి పోలీస్‌స్టేషన్ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రానున్న వినాయక చవితిని ఎకో ఫ్రెండ్లీగా నిర్వహించు కోవాలన్నారు. ఉత్సవ విగ్రహ ఏర్పాట్లలో, నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు పాటించకపోతే విద్యుదాఘాతాలు, నీటిలో మునిగి పోవడం వంటి ప్రమాదాలు ప్రతి ఏడాది జరుగుతున్నాయన్నారు. వీటిపై యాత్రికులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో గంజాయి ప్రభావం అధికంగా ఉందని దీనిపై పోలీసులు కఠినమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఐజి అశోక్‌కుమార్‌కు ఎస్‌పి కృష్ణారావు, డిఎస్‌పి మురళీ మోహన్ పూల బొకేలతో ఆహ్వానం పలికారు. అనంతరం ఐజికి పోలీ సులు గౌరవ వందనం చేశారు. రాజోలు సిఐ టివి.నరేష్ కుమార్, ఎస్ఐలు దుర్గా శ్రీనివాస్, సురేష్, పోలీస్‌సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

రికార్డులు తనిఖీ చేస్తున్న డిఎహెచ్ఒ

తక్కువ పెట్టుబడితో అధిక పాలోత్పత్తి

ప్రజాశక్తి - ఆలమూరు

పాడి రైతులు తక్కువ పెట్టుబడితో అధిక ఫాలోత్పత్తిని సాధించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.వెంకట్రావు అన్నారు. మండలంలోని జొన్నాడ, పెనికేరు గ్రామాలలో మినీ గోకులాలు, సూపర్ నేపియర్, డైరీ ఫార్మ్ వంటి వాటిని ఆయన స్థానిక వెటర్నరీ వైద్యులతో కలిసి క్షేత్రస్థాయిలో బుధవారం పరిశీలించారు. ఇందులో భాగంగా పెనికేరు వైద్యశాలను సందర్శించి, రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మినీ గోకులాలు రైతుల పురోభివృద్ధి కోసం మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వం పాడి రైతులకు చేయూత నిచ్చేందుకు సబ్సిడీపై పశుగ్రాసం అందజేస్తుందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పెనికేరు రైతు తన రెండున్నర ఎకరాల పొలంలో సాగు చేస్తున్న సూపర్ నేపియర్ గ్రాస్ సాగును క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతును అభినందించడం జరిగిందన్నారు. అలాగే రైతులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ వైద్యులు డాక్టర్ బి.భాను ప్రసాదరావు, డాక్టర్ డి.వినోద్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

దోమల నిర్మూలనపై అవగాహన

ముమ్మిడివరంలో ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లా దోమల నిర్మూలనపై వైద్యశాఖ అధికారులు బుధవారం ప్రజలకు అవగాహన కల్పించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు.

ముమ్మిడివరం: దోమలు లేని సమాజంతోనే ఆరోగ్యకరమైన భవిష్యత్ సాకారమవుతుందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎం.దుర్గారావు దొర పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు ప్రతాప్ ఆధ్వర్యంలో ప్రపంచ దోమల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ ని జిల్లా వైద్యాధికారి దుర్గారావు దొర జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఎంపి హెచ్ఎ మేల్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేట : దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకై ఉమ్మడి భాగస్వామ్యంతో ఉద్యమిద్దామంటూ ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. అంబాజీపేట, ముక్కామల పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ కెఎన్.శ్రీనివాస్, కె.సుమ ప్రియ, టి.దివ్యశ్రీ ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ కెయన్.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. సిహెచ్ఒ బి.అప్పారావు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు అందరూ కలసి కట్టుగా అందరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సిల సిబ్బంది, ఎఎన్ఎంలు అశా వర్కర్లు పాల్గొన్నారు. **ఆలమూరు:** మండలంలోని చొప్పెల్ల, పెదపళ్ల పిహెచ్‌సిల ఆధ్వర్యంలో వైద్యాధి కారులు ఎన్.లక్ష్మీ స్నేహ, డి.సాయికిషోర్ పర్యవేక్షణలో ప్రపంచ దోమల దినోత్సవ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవంగా జరుపుకుంటా మన్నారు. ఆడ ఎనాఫిలిస్ దోమ కుట్టడం వలన మానవులకి మలేరియా వ్యాపిస్తుందనే విషయాన్ని సర్ రోనాల్డ్ రాస్ని 1897 ఆగస్టు 20న కనుగొన్నారన్నారు. ఈ సందర్భంగా ఆరోజును గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం ఆగష్టు 20న ప్రపంచ దోమల దినోత్సవం జరుపుకుంటు న్నామన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ అనంత రామకష్ణ, డాక్టర్ కె.భాగ్యశ్రీ, హెల్త్ ఎడ్యుకేటర్లు ఎవివి.రాజా, బి.సూర్యనారాయణ, సిహెచ్ఒ ఎంఎస్ఎన్ రెడ్డి సూపర్‌వైజర్లు పి.శివప్రసాద్, ఎం.శ్రీనివాసరావు, ఏ.ఆర్.బాలామణి, ఏఎన్ఎమ్ లు, హెల్త్ సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు. **మామిడికుదురు** : లూటుకుర్రు, నగరం పిహెచ్‌సి వైద్యాధికారులు ఆధ్వర్యంలో దోమల దినోత్సవం సందర్భంగా అవగాహనా ర్యాలీ నిర్వహించారు దోమల ద్వారానే ప్రాణాంతక వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని పరిసరాల పరిశుభ్రత పై ప్రతి ఒక్కరూ ప్రత్యేక దష్టిచారించాలని లూటు కుర్రు వైద్యాధికారిణి డాక్టర్ కె.సత్యవతి వివరించారు.కార్యక్రమాల్లో హెల్త్ అసిస్టెంట్లు, ఎంఎల్‌హెచ్‌పి లు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **ఐ.పోలవరం:** జి.వేమవరం, కేశనకుర్రు గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న ప్రాథమిక వైద్యాధికారి ఇందిరాశ్రీ, ఎం.రాజేష్ బాబు, సబ్ యూనిట్ అధికారి పి.ఎస్.వి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో దోమల దినోత్సవం సందర్భంగా దోమకాటు ద్వార వచ్చే మలేరియా, డెంగీ, తదితరు వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్ఒ సత్యవతి, ఎంపిహెచ్ఇఒ ఎం.వెంకటేశ్వర్లు, కె.రమేష్, పిహెచ్ ఎన్.సత్యనారాయణమ్మ, హెల్త్ అసిస్టెంట్ కాశి వెంకటరమణ, బి. రవికుమార్ పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** పిహెచ్‌సి ఆధ్వర్యంలో దోమల దినోత్సవాన్ని నిర్వహించి దోమల వల్ల కలిగే నష్టాలను వివరించి అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ ఎల్.నాగార్జున, పిహెచ్‌సి సిహెచ్ఒ ఎం.విజయలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ జి.కమల, సిబ్బంది డి.నాగేశ్వరరావు, జెవివి.సత్యనారాయణ, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అంబాజీపేట ర్యాలీలో పాల్గొన్న ఎంపిపి వెంకటేశ్వరరావు, డాక్టర్ శ్రీనివాస్

పెదపల్ల పిహెచ్‌సి వద్ద ర్యాలీ వైద్యాధికారులు, సిబ్బంది

ఎస్.యానం రవ్వ ప్లాంట్ వద్ద ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

రవ్వ ప్లాంట్ వద్ద గ్రామస్తుల ఆందోళన

కార్యకలాపాలు అడ్డగింత

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఎస్.యానాం రవ్వ ప్లాంట్ యాజమాన్యమైన వేదాంత ఆయిల్ కంపెనీ గ్రామ ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, నిరుద్యోగులకు ఉపాధి కల్పించకుండా గ్రామాన్ని అభివృద్ధి చేయకుండా నిరంకుశంగా వ్యవహరిస్తుందంటూ ఆ గ్రామస్తులు ఆందోళనకు దిగారు. బుధవారం రవ్వ ప్లాంట్ కార్యకలాపాలను అడ్డుకున్నారు. కార్మికులను ప్లాంట్లకు వెళ్లనీయకుండా అడ్డుకొని తెల్లవారుజామున 4 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. గతంలో అనేక సార్లు గ్రామస్తులు ఆందోళన చేపట్టగా అధికారుల సమక్షంలో గ్రామ ప్రజలకు వేదాంత అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా వాటిని తుంగలో తొక్కి గ్రామస్తులను మోసం చేస్తున్నారని ఆరోపించారు..విషయం తెలుసుకున్న ప్లాంట్ పరిపాలన అధికారి సోమన్ దేవ్ ఆందోళన చేస్తున్న గ్రామస్తులు వద్దకు వచ్చి అమలాపురం ఆర్ డిఒ కె.మాధవి, ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావులతో ఫోన్ చేసి మాట్లాడారు. ఈనెల 28న వేదాంత ఉన్నత స్థాయి అధికారులు స్థానిక ఎంఎల్ఎ ఆనందరావు, ప్రభుత్వ అధికారుల సమక్షంలో చర్చలు జరిపి ఎస్.యానాం గ్రామస్తుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో గ్రామ పెద్దలు అయితా బత్తుల రాజశేఖర్, రేవు తిరుపతిరావు, దంగేటి చిట్టిబాబు, ఉలిశెట్టి దొరబాబు, లంకే భీమరాజు, పలచోళ్ళ పద్మనాభం, కాంద్రేగుల ఏడుకొండలు, ఉండ్రు సామ్యూల్,ేంవు రాజేష్, ఉడుము కిషోర్ తదితరులు పాల్గొన్నారు..

అక్విడెక్ట్ పటిష్టతకు చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

అన్నంపల్లి అక్విడెక్ట్ వద్ద అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు, గోదావరి వరదలు నేపథ్యంలో ఏటిగట్లు అక్విడెక్ట్‌ల పటిష్టతపై చర్యలు చేపట్టాలని జలవనరుల ఇంజినీర్లను కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. మండల పరిధిలోని అన్నంపల్లి అక్విడెక్ట్ వరద స్టోరేజ్ రూమ్‌ను బుధవారం కలెక్టర్ సందర్శించి ఇసుక బస్తాలు, ఇతర మెటీరియల్ నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి వరదలు భారీ వర్షాల సమయంలో ప్రతి అధికారి అప్రమత్తతతో వ్యవహరించి, ఎక్కడ ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని స్పష్టం చేశారు. అక్విడెక్ట్ పటిష్టతపై చేపడు తున్న రక్షణ చర్యలపై ఆరా తీసి సమస్యలు ఉన్నాయా అని సంబంధిత ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా స్థానికంగా పరిశీలించి గమనించిన అంశాలపై ఆదేశాలు జారీ చేసి వాటిని కూడా బలోపేతం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో జెసి టి.నిశాంతి, నియోజ కవర్గ ప్రత్యేక అధికారి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఎస్.మధుసూదన్, జల వనరుల శాఖ ఇంజినీర్లు వెంకటేశ్వరరావు, మల్లికార్జునరావు, తహ శీల్దార్ టి.సుభాష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రామకృష్ణకు రాష్ట్ర స్థాయి పురస్కారం

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం పశు సంవర్ధక శాఖ ,సహాయ సంచాలకులు, డాక్టర్ ఒ.రామకృష్ణకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ సేవా పురస్కారం బుధవారం విజయవాడలో అందుకున్నారు. పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ దామోదర్‌నాయుడు, ఎడిషనల్ డైరెక్టర్ డాక్టర్ వై.సింహాచలం, ఐ.రత్నకుమారి, రజిని కుమారి, అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎల్.అనిత చేతుల మీదుగా ఆయన అవార్డు తీసుకున్నారు. రామచంద్రపురం నియోజవర్గంలో రైతులకు అందించిన కిసాన్ క్రెడిట్ కార్డ్స్, సెక్స్ సార్టెడ్ సెమెన్, వరద ముంపు ప్రాంతాల్లో అందించిన వైద్య సేవలు, పశువుల దాణా, పశు నష్ట పరిహారం, అత్యధిక మినీ గోకులాలు, రైతులకు అందించినందుకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేశారు. రామకృష్ణకు ఈ అవార్డు రావడంపై పశువైద్యులు మేడిశెట్టి కృష్ణార్జున, పశు వైద్య సిబ్బంది సంతోషాన్ని వ్యక్తం చేశారు.

విజయవాడలో అవార్డు అందుకుంటున్న ఒ.రామకృష్ణ

వాడపల్లి వెంకన్న ఆలయంలో హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

వెంకన్న హుండీ ఆదాయం రూ. 1.42 కోట్లు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీ ఆదాయాన్ని ఆలయ ముఖ మండపంలో బుధవారం జిల్లా దేవాదాయ ధర్మాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ పర్యవేక్షణలో లెక్కించారు. 28 రోజులకుగాను ఈ లెక్కింపులో రూ.1,42,16,807, 23 గ్రాముల బంగారం, 670 గ్రాముల వెండి తోపాటు 66 పలు దేశాల కరెన్సీ నోట్లు సమకూరాయని ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్య నిర్వహణ అధికారి నల్లం సూర్య చక్రధర్ రావు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ తనిఖీదారు ప్రసాద్, ఆలయ పరిరకకులు డి.సతీష్‌కుమార్, దేవస్థానం, సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా పెదపట్నం, కొమరాడ

ప్రజాశక్తి - మామిడికుదురు

పెదపట్నం, కొమరాడ గ్రామాలలోకలెక్టర్ ఆదేశాల మేరకు దశలవారీగా ప్లాస్టిక్ వాడకం తగ్గించి జీరో ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా ప్రకటిస్తామని డిప్యూటీ ఎంపిడిఒ అడబాల శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రతిరోజు పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో ఉదయం ఏడు గంటల నుంచి ఇంటింటా చెత్త సేకరించి గ్రామాలలో శానిటేషన్, పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి చారించామన్నారు పరిసరాల పరిశుభ్రతపై దృష్టిసారించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. మామిడి కుదురులో జిల్లా పంచాయతీ అధికారి శాంతా లక్ష్మి పారిశుధ్య పనుల నిర్వహణపై పర్యవేక్షిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు

కార్టూ'నిజం'

రాష్ట్రంలో రోజుకు 18 లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణం

నేరాలు ఘోరాలు

మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

ప్రజాశక్తి - రామచంద్రపురం

మహిళ మెడలో బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తి చోరీ చేశాడు. వివరాలు ఇవి.. ద్రాక్షారామం గ్రామానికి చెందిన తంగిరాల జయ సంతోషి విష్ణు ప్రియ వెంకటాయపాలెం గ్రామంలో వున్న లిటిల్ రోజ్ స్కూల్ నందు హెచ్ఎంగా పనిచేస్తోంది. ఆమె తన విధులు ముగి ంచుకొని బుధవారం సాయంత్రం తన స్కూటీపై ఇంటికి వెళ తోంది. ఆ సమయంలో ద్రాక్షారామ సబ్ రిజిస్టర్ ఆఫీసు దాటిన తరువాత వెనుక నుంచి ఎవరో గుర్తు తెలియని ఒక వ్యక్తి మోటార్ సైకిల్‌పై వచ్చి ఆమె మెడలో వున్న ఆరు కాసుల బంగారు పుస్తెల తాడుని లాక్కొని వెళ్లిపోయాడు. దీనిపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ద్రాక్షా రామ ఎస్ఐ ఎం.లక్ష్మణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మిస్సింగ్ కేసు నమోదు

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు గ్రామానికి చెందిన రాగిరెడ్డి శ్రీనివాసరావు మంగళవారం రాత్రి నుంచి కనబడం లేదని అతని సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఎస్ఐ కె.నరేంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనివాసరావుకు ఇద్దరు కుమారులు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. ఏడాది క్రితం గుండె వ్యాధి నిమిత్తం స్టంట్ వేశారు. మంగళవారం రాత్రి 7 గంటల సమయంలో రాజమహేంద్రవరం వెళ్లి సరుకులు తీసుకొస్తానని చెప్పి బయటకు వెళ్లాడు. తిరిగి రాకపోవడంతో అతని అన్న రాగిరెడ్డి ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. అతని ఆచూకీ తెలిస్తే 9440796662, 9154875597లకు తెలియ చేయాలని కోరారు.

పేకాడుతున్న ఏడుగురు అరెస్ట్

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని గ్రామాలలో బుధవారం పోలీసులు పేకాట శిబిరాలపై విస్తృత దాడులు నిర్వహించారు. ఆత్రేయపురం గ్రామ శివారులో ఎస్ఐ ఎస్.రాము తన సిబ్బందితో పేకాట శిబిరంపై దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులో తీసుకుని వారి వద్ద నుంచి రూ.6,200 స్వాధీనం చేసుకున్నారు. ఏడుగురి వ్యక్తులపై కేసు నమోదు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కొమరాజులంకలో 8మంది..

రావులపాలెం: మండలంలోని కొమరాజులంకలో పేకాట శిబిరంపై దాడి చేసి బుధవారం ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ కెవి.రమణారెడ్డి తెలిపారు. విశ్వసనీయ సమాచారంతో పేకాట శిబిరంపై సిబ్బందితో దాడి చేసి 8 మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ 13,500 స్వాధీనం చేసుకుని కేసునమోదు చేశామన్నారు.

గంజాయి కేసులో నిందితుని అరెస్ట్

ప్రజాశక్తి-రౌతులపూడి

గంజాయి రవాణా కేసులో పరారీలో ఉన్న రౌతులపూడికి చెందిన గండేపల్లి దుర్గాప్రసాద్‌ను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. రౌతులపూడి శివారు మరిడమ్మ ఆలయం వద్ద అతడిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

బస్సు దిగుతుండగా మహిళకు ప్రమాదం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద బస్సు దిగుతున్నప్పుడు జరిగిన ప్రమాదంలో మహిళ కాలు నుజ్జునుజ్జు అయ్యింది. ఈ సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలానికి చెందిన రేవాడ రాజేశ్వరి కాంప్లెక్స్ వద్ద తుని బస్సు నుంచి దిగే క్రమంలో ప్రమాదవశాత్తు పడిపోయింది. ఆమె కాలి పైనుంచి బస్సు చక్రం ఎక్కింది. ఆమె కాలు నుజ్జునుజ్జు అయ్యింది. ప్రమాదం జరిగి గంట గడిచినా అంబులెన్స్ రాకపోవడంతో ఆమె కుమార్తె లబోదిబో మంటూ ఏడ్చింది. స్థానిక సొసైటీ డైరెక్టర్ పాలిశెట్టి సతీష్, కాంప్లెక్స్‌లోని మరో వ్యాపారి చొరవతో ఆసుపత్రికి పంపించారు.

సారాతో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-రౌతులపూడి

రౌతులపూడి గ్రామ శివారు ఏలేరు కాలువ వద్ద సారా తరలిస్తున్న రౌతులపూడికి చెందిన పోలపర్తి వెంకటరమణను బుధవారం అదుపులోకి తీసుకున్నట్లు రౌతులపూడి ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు. అతని వద్ద ఉన్న 60 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు.

డ్రైవర్‌కు రథసారథి యూనియన్ సాయం

ప్రజాశక్తి - అయినవిల్లి

ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న డ్రైవర్ కనకాల వెంకటేశ్వరరావుకు అమలాపురం రథసారథి యూనియన్ కమిటి ప్రెసిడెంట్ వాసంశెట్టి సత్యానందం ఆధ్వర్యంలో చికిత్స నిమిత్తం యూనియన్ సభ్యుల ద్వారా రూ.7500 సేకరించారు. ఈ నగదును వెంకటేశ్వరరావుకు బుధవారం అందజేశారు. ముమ్మిడివరం మండలం పల్లవారిపాలెం కు చెందిన చికురుమిల్లీ శ్రీనివాసరావు (డ్రైవర్)తన సొంత ఖర్చు తో 25 కేజీల రైస్ ప్యాకెట్ అందజేశారు. కార్యక్రమంలో అమలాపురం రథసారథి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ దంగేటి దుర్గాప్రసాద్, సెక్రెటరీ మంద దుర్గారావు, ట్రెజరర్ యర్రా నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

పంట బీమా నమోదు గడువు పొడిగింపు

ప్రజాశక్తి -కరప

ఈ ఖరీఫ్‌కు సంబంధించి ప్రధానమంత్రి పసల్ బీమా యోజన కింద రైతుల నమోదు గడువు ప్రభుత్వం పెంచిందని మండల వ్యవసాయ అధికారి సత్య తెలిపారు. ఇంతకు ముందు నిర్ణయించిన తేదీకి బదులుగా, ఆగస్టు 30, 2025 వరకు రైతులు నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించినట్టు తెలిపారు.

పెరుగుతున్న వరద ప్రవాహం

మునుగుతున్న కాజ్ వేలు

ప్రజాశక్తి - మామిడికుదురు

వరద ప్రవాహం పెరుగుతుండడంతో బుధవారం వైనతేయ, గౌతమి, వృద్ధ గౌతమి నదీపాయలు పొంగి ప్రవహిస్తున్నాయి. అప్పనపల్లి, పెదపట్నం,పెదపట్నం లంక, బిదొడ్డవరం తదితరలంక గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలు, కొబ్బరి తోటల్లోకి వరద నీరు వచ్చి చేరుతోంది అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానం స్నానఘట్టం పూర్తిగా వరద నీట మునిగింది. పాశర్లపూడి నుంచి మూడు లంక గ్రామాలకు వెళ్లే ప్రధాన ఆర్ అండ్ బి రహదారిలో పాటు రేవులో వరద నీరు ప్రవేశించింది. పి గన్నవరం మండలం లో గోదావరి నదికి మధ్యలో ఉన్న ఊడిమూడి లంక, బూరుగులంక, అరిగెల వారి పేట, జి పెదపూడి లంక, పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం అయోధ్య లంక, మర్రిమూల, అనగార్లంక, పెదమలంక గ్రామాలకు అనుసంధానంగా ఉన్న పాటురేవుల్లో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో లంక గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. లైఫ్ జాకెట్లు లేకుండా మరపడవలపై ప్రాణాంతకంగా రాకపోకలు సాగిస్తున్నారు. చాకలి పాలెం సమీపంలో కనకాయలంక లోతట్టు కాజ్ వే ముంపులో చిక్కుకుంది. రైతులు పశుగ్రాసం తరలింపులో అవస్థలు పడుతున్నారు. పి.గన్నవరం మామిడి కుదురు తహశీల్దార్‌లు, ఎంపిడిఒ, డిప్యూటీ ఎంపిడిఒ ఎ.శ్రీనివాసరావు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వరద ప్రభావిత గ్రామాల్లో సహాయ చర్యలు చేపట్టారు. **ఆత్రేయపురం:** బొబ్బర్లంక బ్యారేజీ వద్ద గోదావరి గౌతమి, వశిష్ట నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్న దృష్ట్యా మండలంలోని అధికారి యంత్రాంగం అప్రమత్తమయింది.

వరద నీట పూర్తిగా మునిగిన బాలబాలాజీ స్నాన ఘట్టము

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కపిలేశ్వరపురం: గోదావరి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో వరదల పట్ల ప్రజలుఅప్రమత్తంగా ఉండాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలోని కేదార్లంక, నారాయణ లంక, వీధి వారిలంక, అద్దంకి వారి లంక, పల్లపుల్లంక గ్రామాల్లోని వరద పరిస్థితులను, ఆయన సివిల్ సప్లైస్ డిఎంతో కలిసి పర్యవేక్షించారు. ఆయా గ్రామాల్లోని పరిస్థితులను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. లంక గ్రామాల్లో వరద పరిస్థితిపై ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ వారిని అప్రమత్తం చేయాలని సూచించారు. వరదల పట్ల ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో విఆర్ఒ వి.వెంకటేశ్వరరావు, పోలీస్, రెవెన్యూ, సిబ్బంది, ఆయా గ్రామాల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్‌సి సహకార సంఘాల అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం

మాట్లాడుతున్న విజయ్ కుమార్

ఎస్‌సి సహకార సంఘాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాష్ట్ర మాల సంక్షేమ సహకార సంఘం అధ్యక్షులు పెదపూడి విజయ్ కుమార్ పేర్కొ న్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ంలో సంఘ ప్రతినిధులు అధికారులతో సమావేశం నిర్వహించి సూచనలు సలహా లు స్వీకరించారు అనంతరం అంబాజీపేట గ్రామంలో షాపింగ్ కాంప్లెక్స్ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి తదుపరి పంచాయతీరాజ్ అతిథి గహం నందు పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్ట బోవు భవిష్య కార్యాచరణ ప్రణాళికలను గూర్చి విశదీ కరించారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చెల్లి అశోక కుమార్ , మద్దా మని కొల్లా బత్తుల అప్పా రావు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యవతి తదితరు లుపాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణ రద్దు చేయాలి

ఎస్‌సి వర్గీకరణ వెంటనే రద్దు చేయాలని, మాలల అభివద్ధి కొరకు అధిక శాతం రుణాలు కేటాయించాలని, తదితర అంశాపై డిమాండ్ చేస్తూ జిల్లా దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో విజయ్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందించారు. సమక్షంలో చైర్మన్‌కు వినతిపత్రం అందించారు ఈ కార్యక్రమంలో మాల కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, జిల్లా దళిత ఐక్యవేదిక చైర్మన్ భారత రిపబ్లికన్ పార్టీ జాతీయ కార్యదర్శి డిబి లోక్, కన్వీనర్ జంగా బాబురావు కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు కోకన్వీనర్ రేవు తిరుపతిరావు, నెల్లి లక్ష్మీపతి, నూకపెయ్యి చిన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేసిన వారితో ఎంఎల్ఎ వేగుళ్ల

ఆలయాల అభివృద్ధికి ధర్మకర్తల మండలి కృషి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ఆలయాల అభివద్ధికి ధర్మకర్తల మండలి కృషి చేయాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. కపిలేశ్వరపురం లో బుధవారం నిర్వహించిన శ్రీ అగస్తేశ్వర, పాప వినాసేశ్వరస్వామి దేవస్థానం, శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి దేవస్థానం ఆలయాల ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం అగస్తేశ్వర, పాప వినాసేశ్వరశ్వర స్వామి ఆలయాల చైర్మన్‌గా పితాని రామచంద్రరావు, మరో 9 మంది సభ్యులను, జనార్ధన స్వామి ఆలయ చైర్మన్ గా కామిని అచ్యుతరామారావు, మరో 9 మంది సభ్యులచే మండపేట ఆలయ ఇఓ కామేశ్వరరావు పదవి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన చైర్మన్ లను,సభ్యులను, ఎమ్మెల్యే వేగుళ్ళ సన్మానించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి -తాళ్లరేవు

మండలంలోని ఇంజరం 11 కెవి హెడ్ క్వార్టర్ ఫీడర్ పరిధిలో వార్షిక మరమ్మత్తుల నిమిత్తం గురువారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్టు విద్యుత్ శాఖ ఇఇ ఎన్.ఉదయ్ భాస్కర్ తెలిపారు.ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ సరఫరా అంతరాయము కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

దద్దరిల్లిన మండల సమావేశం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ అత్యవసర సర్వసభ్య సమావేశం అధికార, ప్రతిపక్ష సభ్యులు వాగ్వాదాలతో దద్దరిల్లింది. సమావేశంలో రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొన్నారు. మండల పరిషత్ ప్రజాప్రతినిధులకు ఇక ఏడాది కాలం మాత్రమే ఉండగా కూటమి నేతలు అధికారులను అడ్డుపెట్టుకొని వర్క్ ఆర్డర్లు ఇవ్వకుండా అభివృద్ధి అడ్డుకుంటున్నారని వైసిపి ఎంపిపి సత్యవేణి, జడ్‌పిటిసి పుట్టపూడి అబ్బు ఆరోపించారు. ఇందుకు ఎమ్మెల్యే వేగుళ్ళ స్పందించాలని కోరారు. దీనిపై ఎంఎల్ఎ వేగుళ్ళ మాట్లాడుతూ వైసిపి పాలనా కాలంలో తనను తీవ్రంగా వేదికపై అవమానించారని, క్షేత్రస్థాయిలో కూటమి ఎంపిటిసి సభ్యులు, సర్పంచుల కు నిధులు కేటాయించకుండా వేధించారన్నారు. అలా తనకు జరిగిన అన్యాయాన్ని సరి చేసేందుకు తానే వర్క్ ఆర్డర్లను ఆపు చేయించానన్నారు. గతంలో ఏం జరిగినా పాలనకు ముందు సాగాలంటే మండల పరిషత్ నిధులు నుంచి 50 శాతం తన పరిధికి కేటాయించాలని, ఆ నిధులను ఇదే మండల పరిషత్ పరిధి లోని గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేస్తానని ఎంఎల్ఎ వేగుళ్ళ చెప్పారు. కార్యక్రమంలో మండపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి రామకృష్ణ.ఎంపిడిఒ రాజేంద్రప్రసాద్, తహశీల్దార్ శ్రీనివాస్, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు, సొసైటీచైర్మన్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులతో ప్రజలకు ఇక్కట్లు

ప్రజాశక్తి - కాట్రేనికోన

బొబ్బర్లంక-పల్లంకుర్రు ప్రధాన పంట కాలువకు బులావారిమొండి సమీపంలో నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రక్షణ గోడ నిర్మాణం, హెడ్ రెగ్యులేటర్ పనులు అసంపూర్తిగా చేయడం వలన పల్లంకుర్రు పంచాయతీ పరిధిలోని 24 గ్రామాల ప్రజలు, బలుసు తిప్ప గ్రామ ప్రజలు అవస్థ పడుతున్నారని పల్లంకుర్రు సర్పంచ్ నాతి అలివేణి, ఎంపిటిసి సభ్యుడు గెద్దాడ గుణ వేణు కుమార్ ఇరిగేషన్ అధికారిని సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించారు. విద్యార్థుల స్కూలుకు వెళ్లే బస్సులు దిగువ ప్రాంతాలకు వచ్చే మార్గాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాట్రేనికోన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి కోలాటి సత్యవతి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. సమావేశంలో ప్రజా సమస్యల పట్ల అధికారులను నిలదీశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని జడ్‌పిటిసి సభ్యుడు నేల కిషోర్ కుమార్ పేర్కొన్నారు. సమావేశంలో తహశీల్దార్ సుబ్బలక్ష్మి, ఎంపిడిఒ ఎస్ వెంకటాచలం, వైస్ ఎంపిపి సానబోయిన నాగేశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

కందులపాలెంలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని కందులపాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా వనరుల కేంద్రం నుంచి వ్యవసాయ సహాయ సంచాలకులు రాజశేఖర్ రామచంద్రపురం ఎడిఎ బి.నాగకుమార్, మండల వ్యవసాయ అధికారి టివిఆర్.మణిదీప్ పాల్గొన ప్రసంగించారు. వరిలో కాండం తొలుచు పురుగు యొక్క జీవిత చక్రం, కాండం తొలుచు పురుగు జీవితంలో నాలుగు దశలు లో రూపతరం చెందుతుంది అని తెలియ జేశారు. అనంతరం నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అదే విధంగా ఫీల్డ్ లెవెల కంపెనీ ద్వారా డెమో చేయించారు. డ్రోన్స్ 80 శాతం ప్రభుత్వం రాయితీతో వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తున్నాం అని అధికారులు తెలియ జేశారు, అదేవిధంగా ఖరీఫ్ పంటకు సంబంధించి ఈ పంట నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు వైట్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

చవితి ఉత్సవాలు కాలుష్య రహితంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - అమలాపురం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్, ఎస్‌పి కృష్ణారావు

జిల్లాలో ఈనెల 27 నుంచి సెప్టెంబర్ 05 వరకు జరిగే 2025 వినా యక చవితి ఉత్సవాలను. ప్రశాంత వాతావరణంలో ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టాలకు తావులేకుండా కాలుష్య రహితంగా మట్టి విగ్రహాలతో జరుపుకు నేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో వినాయకచవితి ఉత్సవాలు నిమజ్జన కార్య క్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రెవెన్యూ, మున్సిపల్, పోలీస్, కాలు ష్య నియంత్రణ, వైద్య ఆరోగ్యం, అగ్నిమాపక, పంచాయతీ, మత్స్యశాఖ, గణేశ్ ఉత్సవ సమితి కమి టీ సభ్యులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వినాయక మండపాలు ఏర్పాటు, విగ్రహాల ప్రతిష్ట వినాయక నిమజ్జనం సందర్భంగా వివిధ ఘాట్ల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై శాఖల వారీగా సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను కాలుష్య రహితంగా నిర్వ హించుకునేలా అధికారు లందరూ సమన్వ యంతో పనిచేసి జిల్లాలో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన వేడు కలను విజయవంతం చేయాలన్నారు. వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా జరుపు కునేలా జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఉత్సవ కమిటీలు, నిర్వహణ సంఘాల వారిచే సమా వేశాలు ఏర్పాటు చేయాల న్నారు. ఎస్‌పి బి. కృష్ణారావు ప్రసంగిస్తూ వినాయక చవితి రోజున సుమారుగా 30 వేల మంది యాత్రికులు అయినవిల్లి వినాయక ఆలయాన్ని సందర్శిస్తారని, స్వామి దర్శనం కోసం 'క్యూ' లైన్లు, పాలు, భోజనం వంటి అన్ని అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. వినాయక చవితి రోజున రద్దీని నియంత్రించడానికి వన్ వే ట్రాఫిక్ ను ప్రకటిం చాలన్నారు. గణేష్ విగ్రహం నిర్మించిన దేవాలయాలు మరియు మండపాల వద్ద పారిశు ధ్యం ఉండేలా చూసుకోవా లన్నారు . ఈ కార్యక్రమంలో జెసి టి. నిషాంతి, డిఆర్ఒ కొత్త మాధవి, అయినవిల్లి దేవాలయం ఇఒ భవాని, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

ప్రజాశక్తి - మామిడికుదురు

మామిడి కుదురు సెంటర్లో. కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు.. మండల శాఖ అధ్యక్షుడుఅప్పన శ్రీరామకృష్ణ మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని. భారత దేశ అభివృద్ధికి బాటలు వేశారని కొనియాడారు. కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్. బత్తుల సురేష్ బాబు, జిల్లా కార్యదర్శి గెడ్డం వెంకటేశ్వరావు, వానరాశి దుర్గారావు, ఎం రత్నం, ఎన్ వెంకటేశ్వరరావు,వానరాశి దొరబాబు,బొంతు గంగాజలం తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** దేశంలో కంప్యూటర్ యుగానికి ఆద్యుడు మాజీ ప్రధాని రాజీవ్ అని మండల కాంగ్రెస్ పార్టీ కొనియాడింది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధపార్కు ఆవరణలో మాజీ ప్రధాని రాజీవ జయంతిని ఘనంగా నిర్వహిం చారు. యూత్ కాంగ్రెస్ నాయకుడు పి.ఉదయ భాస్కర్ వర్మ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో తొలుత రాజీవ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా రాజీవ్‌గాంధీ సేవలను కొనియాడుతూ దేశంలో శాస్త్ర, సాంకేతిక రంగాలలో కంప్యూటర్ విప్లవానికి నాంది పలకడమే కాకుండా, 73,74వ రాజ్యాంగ సవరణల ద్వారా గ్రామ పంచాయ తీలకు కేంద్రం నుంచి నేరుగా నిధులు మంజూరు చేయడం వంటి సంస్కరణలను తీసుకువచ్చి దేశాభివృద్ధికి పాటు పడ్డారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డీ నాగేశ్వరరావు, గోడి భాస్కర రావు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

బాధితునికి రూ.15 వేల సాయం

ప్రజాశక్తి - రాజోలు

సాయం అందజేస్తున్న గ్రామపెద్దలు

ఇటీవల కరెంట్‌షాక్‌తో ప్రాణాపాయం నుంచి బయటపడి రాజ మహేంద్రవరం ఆసుపత్రిలో మలికి పురం మండలం గుడిమెళ్లంక గ్రామానికి చెందిన ఎలక్ట్రిషియన్ అయినపర్తి రాజేష్ చికిత్స పొందుతున్నాడు. బాధితునికి బుధవారం మేడిచర్లపాలెం గ్రామానికి చెందిన అంబేద్కర్ ఐక్యత యువజన సంఘం సభ్యులు సమకూర్చిన రూ.15 వేలను గ్రామ పెద్దల చేతుల మీదుగా అందజేశారు. ఆపదలో ఆసరాగా అంబేద్కర్ ఐక్యత యువజన సంఘం చేస్తున్న సేవలు అభినందనీయమని గ్రామస్తులు కొనియాడారు.

IN THE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA
I.A.No.408/2025, I.A.No.277/2024 in O.S. No.227/2020

Between:
Nurukurty Veera Venkata Ramana ...Petitioner/Plaintiff
and
Voleti Mallikharjuna Rao (died) & others ...Respondents/Defendants

To: Respondents:
R2: Voleti Sasikala, W/o. (Late) Voleti Mallikharjuna Rao, R/o. D.No.68-8-4/A, Ashok Nagar, Kakinada.
R3: V.S.N.R. Manoja, D/o. (Late) Voleti Mallikharjuna Rao, R/o. D.No.68-8-4/A, Ashok Nagar, Kakinada.
R4: Voleti Rasagna, D/o. (Late) Voleti Mallikharjuna Rao, R/o. D.No.68-8-4/A, Ashok Nagar, Kakinada.

పై నెంబరు పిటిషన్‌లో 2 to 4 రెస్పాండెంట్స్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**29-08-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును. **(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)**

పప్పు పాపిరెడ్డి
అడ్వకేట్, కాకినాడ, సెల్: 9182605678

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, KAKINADA
A.S.S.R.No.2258/2025
I.A. No.614/2025

Between:
Calvary Temple, Hyderabad, rep. by its Founder President **Dr. P.Satish Kumar** and others ...Petitioners
and
The CBCNC, Rep. by its Secretary & others ...Respondents

1) The Trust Association of the convention of the Baptist Churches, rep. by Chairman, **Rev. Dasari Yacob**, S/o. (late) Moses, 59 yrs., Flat No.501, Lingamurthy Central, Vuyyuru Municipality.
2) **Dasari Yacob**, S/o. (late) Moses, 59 yrs., Flat No.501, Lingamurthy Central, Vuyyuru Municipality. (Petitioners)

Please take notice that the Petitioners, has applied for appeal against the decree in I.A. in suit, and the matter was posted for your appearance on **22-08-2025** at 10 am. If you fail to appear before the Hon'ble Court the matter will be decide exparty. (By order of the Court)

PILLI SRINIVAS
N.SANJEEV KUMAR
Advocates
D.No.9-5-3, Elwinpet, Kakinada

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, KAKINADA
E.A.No.847/2023 in E.P.No.57/2019 in O.S.No.197/2017

Between:
Kovvuri Subbareddy & another ...Petitioners
and
Yadla Surya Prakash and another ...Respondents

To:
R1: Yadla Surya Prakash, S/o. Apparao, Business, D.No.2-187, Atchutapuratrayam Village, Pedapudi Mandal.

పై నెంబరు E.A.No.847/2023లో 1వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**29-08-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకో వలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి రాజమహేంద్రవరం
I.P.No.6/2023

మధ్య
కనుబుడ్డి సునీత ...పిటిషనర్
మరియు
గెద్ధ సతీష్ & 29 అదర్స్ ...రెస్పాండెంట్స్

R9. విరోతి రేవతి D/o.వెంకటరమణ, డోర్.నెం.13-79, పోస్ట్ ఆఫీసు రోడ్, RR పురం, పెందుర్తి, వేపగుంట, విశాఖపట్నం.
R16. జెట్ల సాయి S/o.వరలక్ష్మి డోర్.నెం. 36-28-18, సప్పావారి వీధి, కోటిపల్లి బస్‌స్టాండ్, రాజమహేంద్రవరం.

పై నెంబరు దావా గ్రంధములో **R9, R16,** ప్రతివాదులయిన మీరు, కోర్టు ద్వారా, పోస్టలు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపిననూ, కావాలనే ఉద్దేశ్యపూర్వకంగా కోర్టుకు రానందున మీరు **ది.01-09-2025** ఉదయం **గం॥10.30ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల అభ్యంతరములు తెలియపరచవలెను. లేనిచో మీ పరోక్ష మందు తీర్మాణించబడును.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
సత్తి వీర రాఘవ రెడ్డి
సత్తి వీరేంద్ర రెడ్డి
అడ్వకేట్స్
రాజమహేంద్రవరం రాజమహేంద్రవరం
ది.20-08-25 సెల్.9346322113

IN THE COURT OF THE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KAKINADA
I.A.No.278/2025in O.S.No.401/2025

Between:-
Kadhiri Saradha ...**Plaintiff/ Petitioner**
Kasarapu Durga Rao and another ...**Defendants/Respondents**
To. Defendant/Respondent 2
Chodipalli Koteswara Rao, S/o.Jogi Raju, Hindu, Welder, D.No.48-6-21, Goleelapeta, Jagannaickpur, Kakinada, Kakinada Urban Mandal, Kakinada District.

పై నెంబరు దావాలో మరియు పిటిషన్‌లో 2వప్రతివాది/ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు దావాసమన్లు/ నోటీసులు పంపినను, మీరు తీసుకొనకుండాగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.04-09-2025 సం॥రం** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **10.30ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై దావా మరియు పిటిషన్ మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వై.భాస్కరరావు
ఎం.మోహనకుమార్
డోర్‌నెం.9-235, గోపికృష్ణ కాలనీ
తూరంగి, కాకినాడ
సెల్.9989154470

పాస్ పోర్ట్ పడిపోయినది

తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం, ఇనగంటివారిపేట గ్రామం డోర్ నెంబర్ 1-52 కాపురస్తురాలు గాడి చినపాప యావన్మందికి తెలియజేస్తున్నది ఏమనగా, నా యొక్క పాస్ పోర్ట్ నెంబర్:**R 2794249, తేది 06-08-2025** న జిరాక్స్ నిమిత్తం ఇనగంటివారిపేట నుండి సీతానగరం వెళు తుండగా మార్గమధ్యంలో పాస్‌పోర్ట్ పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు.కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

గాడి చినపాప
W/o అబ్బులు, డోర్ నెం 1-52,
ఇనగంటివారిపేట, ముగ్గుళ్ళ, సీతానగరం మండలం,
తూర్పుగోదావరి జిల్లా,, పిన్ కోడ్: 533287
సెల్ : 9010641369

ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో కాకినాడ జిల్లా
H.M.O.P.161/2023

గంటా వీరన్న ..పిటిషనర్
మరియు
గంటా వరలక్ష్మి ...రెస్పాండెంట్

టు.
గంటా వరలక్ష్మి W/o.వీరన్న, D/o.అమలగంటి రాయుడు, కొత్తకాలనీ, వెదురుపాక, రాయవరం మండలం, తూ॥గో॥జిల్లా.

పిటిషనర్ తరుపున పబ్లికేషన్

పై నెంబరు కేసులో పిటిషనర్ అయిన గంటా వీరన్న ఆయన బార్య గంటా వరలక్ష్మి, రెస్పాండెంట్ అయిన మీ మీద పై కోర్టులో సెక్షన్ 13(1)(ఐఎ)(ఐబి) హిందూ వివాహ చట్టం ప్రకారం విడాకుల కొరకు కేసు దాఖలు చేసుకొన్నారు. మీరు సదరు కేసు వాయిదాలు హాజరు కాని కారణంగా ఈ పబ్లికేషన్ ఇవ్వడం జరిగింది. పై నెంబరు కేసు **ది.26-08-2025** తేదీ అయి ఉన్నది. కావున **ది. 26-08-2025** తేది **ఉదయం 10.30 ని॥లకు** మీరు గాని మీ తరుపున మీ అడ్వకేటు గాని పై కోర్టు నందు హాజరు కావలెను. లేనిచో మీకు పరోక్షంగా తీర్మాణం చేయుదురు అని ఇందుమూలంగ తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పి.మృత్యుంజయ రావు
అడ్వకేట్, నాగంపేట
పెద్దాపురం, కాకినాడ జిల్లా,
సెల్.9848113611

NOTICE
IN THE HONOURABLE COURT OF THE SPL. JFCM FOR PROH AND EXCISE COURT
OS.No.1085/2024

Between:
Godavarthi Sai Akhil ....Plaintiff
And:
The Service Delivery Coordinator (Wireline - Field Service Operations (Wireline services), Baker Hughes Singapore Pte. & 2 others .... Defendants
To,
Defendant No.3:
Baker Hughes Singapore Pte rep. by The Service Delivery Coordinator, 276H+4JQ, Kakinada Industrial Area, Kakinada, Andhra Pradesh 533005

Please take notice in the above matter which was filed against you and others for realization of the salary dues. The matter stands posted to **04/09/2025** for your appearance either in person or through your Advocate at **10 A.M.** in the above court. If you fail to appear, the matter will be proceeded ex-parte in your absence.

Jaya Krishna Polubothu,
ADVOCATE, Vizianagaram
Cell: 93464 40716

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
A R B NO. 95 of 2025.

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Legal Officer, **KARIMNAGAR** Branch, V Ramesh S/o Kanakaiah Aged about 33 Years, R/o. Karimnagar. ...Disputant

VERSUS

Pedapudi Nageshwara Rao & Others
1. Pedapudi Nageshwara Rao S/o. Nookalu Age: 55years, Occ: Ch. Loco Insp. Mechanical, SC Railway, Bellampally, R/o. H.no. 2-10-561, Erth Raj Nilayam, Flat No.303, Yathraja Nilayam, Hunter Road, Hanamkonda.
2. Chandan Kumar S/o. Dharmaveer Prasad Age: 31years, Occ: LP (Goods) Electrical Dept. SC Railway, Bellampally, R/o. Vill Abdulhaichak, Po: Sonsa, P.S Rahui, Nalanda, Bihar, India – 803119
5. Chandra Sai Babu S/o. Ch. Joga Rao Age: 55years, Occ: TTI, Commercial Dept. SC Railway, Kazipet, R/o.H.no.H.No.2-23/B, Nandigama Padu Yatapaka, East Godavari, East Godavari, Andhra Pradesh, India - 507134
6. Ishwari Prasad Dehariya S/o. Amarlal Dehariya Age: 51years, Occ: LP (Goods), Electrical, SC Railway, Kazipet, R/o. Durga Nagar, Bharo Gunj, Mahamana Wada, Madhya Pradesh, India - 480661 ...Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on **28-08-2025** for your appearance On that day you have to appear in person at **11.00 A.M** . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
A R B NO. 151 of 2024.

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Legal Officer, KARIMNAGAR, Branch, V Ramesh S/o Kanakaiah Aged about 33 Years, R/o. Karimnagar. ...Disputant

VERSUS

HOSUR JAYARAM & Others
1. HOSUR JAYARAM S/o. Ananda Rao Age: 41years, Occ: Assistant Vice President Baroda Global Shared Services Bank Of Baroda, Hyderabad, R/o. H.no. Flat No. 201, Adithi Hights Azmath Nagar, Kalyanipuri, Uppal, Hydrabad.
3. KONARAGIRI PHANI SURYA LAKSHMI PAVAN KUMAR S/o. Venkateshwara Vara Prasad Babu Age: 38years, Occ: Process Developer, Gen Pact India Pvt. Ltd., Hyderabad, R/o. H.no. 1-46, Chinthalamori, Malikipuram, East Godavari.
4. KARTHIK KRISHNAN S/o. Chandra Sekhar Age: 45years, Occ: Prof. Relevant Technologies, Moulia Ali Secunderabad, R/ o. H.no. Flat No. 302, Rukmini Enclave, MJ Colony, Mouli Ali, Secunderabad. ...Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on **28-08-2025** for your appearance On that day you have to appear in person at **11.00 A.M** . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION KARIMNAGAR